# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి: 01 | సంచిక: 284 | హైదరాబాద్ | శనివారం | 05-04-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459




## మీ అయ్యలొచ్చినా

# ఆపలేరు

శోభాయాత్ర నిర్వహించి తీరుతా

బీజేపీలో చెమ్చాగాళ్లకు పదవులు

మేకప్ మ్యాన్ రాజ్యం నడుస్తుంది

ఆయన మనుషులకే టికెట్లు, పోస్టులు

మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



02

## రాహుల్ ..

# జర దేఖో



### తెలంగాణలో ఏం జరుగుతుందో చూడండి

రాజ్యాంగం నవ్వుల పాలు అవుతోంది

బుల్డోజర్ల పాలన సాగుతున్నది

మీరేమో మోడీని తిడతారు.. రేవంత్ పొగుడుతాడు

మీ నీతిసూత్రాలు, సిద్ధాంతం తెలంగాణలో అమలవుతోందా?

పార్టీ ఫిరాయింపులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు?

రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

02



## సీతమ్మకు బంగారు చీర

- భద్రాద్రికి పంపనున్న నేతన్న హరిప్రసాద్
- చేనేత మగ్గంపై నేసిన బంగారు పట్టుచీర
- పదిరోజుల పాటు శ్రమించి తయారీ
- మూడేండ్లుగా చీరను తయారుచేస్తున్న హరిప్రసాద్

02



02

## చైనా రివెంజ్

- అమెరికా దిగుమతులపై 34 శాతం టారిఫ్
- ఏప్రిల్ 10 నుంచి అమలు
- గోల్డ్‌కార్డ్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్
- ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న పన్నుల లొల్లి

## హెచ్‌సీయూ భూములపై

# కమిటీ

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

ఇప్పటికే సర్కారుకు సుప్రీం చురకలు

రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమం

ఈ భూములపై మంత్రులతో ప్రత్యేక కమిటీ




02



## దుమ్మురేపిన

# లక్నో

- ఉత్కంఠ పోరులో 12 పరుగుల తేడాతో విజయం
- 20 ఓవర్లలో 204 పరుగులు చేసిన లక్నో
- 191 పరుగులకే ముంబై ఆల్ అవుట్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా దిగ్వేశ్



02

## చదువులో మనం టాప్ ఉండాలె

- విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయండి
- వర్సిటీల్లో అక్కర్లేని కోర్సులు తీసేయండి
- విద్యావ్యవస్థలో ప్రక్షాళన అవసరం
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

02



### రాష్ట్ర ప్రజలకు

## శ్రీరామనవమి కానుక

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు

లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం ప్రారంభం

పేదలకు నిజమైన బహుమతి అందజేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



02

# చైనా రివెంజ్

- అమెరికా దిగుమతులపై 34 శాతం టారిఫ్
- ఏప్రిల్ 10 నుంచి అమలు
- గోల్డ్‌కార్డ్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్
- ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న పన్నుల లొల్లి

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది. "చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. గోల్డ్‌కార్డ్ ఫస్ట్‌లుక్ విడుదల చేసిన ట్రంప్ ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి. ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. "చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు..నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికాచైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

# దుమ్మురేపిన లక్నో

- ఉత్కంఠ పోరులో 12 పరుగుల తేడాతో విజయం
- 20 ఓవర్లలో 204 పరుగులు చేసిన లక్నో
- 191 పరుగులకే ముంబై ఆల్ అవుట్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా దిగ్వేశ్

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ఐపీఎల్ 18 లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రెండో విజయం సాధించింది. ముంబయి ఇండియన్స్ తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆ జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 204 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన హార్దిక్ సేన 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (67: 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), నమన్ ధీర్ (46: 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. ముంబయి విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా 9 పరుగులే వచ్చాయి. లఖ్‌నవూ బౌలర్లలో శార్దుల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, దిగ్వేశ్, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. నాలుగు ఓవర్లువేసి కేవలం 21 పరుగులు ఇచ్చిన దిగ్వేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వచ్చింది.

**చెలరేగిన నమన్, సూర్య..**

204 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయికి రెండో ఓవర్లోనే షాక్ తగిలింది. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ఓపెనర్ విల్ జాక్స్ (5) రవిబిష్ణోయ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో రికెల్టన్ ఔటయ్యాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నమన్‌ధీర్ లఖ్‌నవూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆకాశ్‌దీప్ వేసిన నాలుగో ఓవర్లో వరుసగా రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు కొట్టాడు. అవేశ్ ఖాన్ వేసిన ఐదో ఓవర్లో సూర్య సిక్స్ కొట్టాడు. అనంతరం ఇద్దరు బ్యాటర్లు ఫోర్లతో స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో దిగ్వేశ్ వేసిన తొమ్మిదో ఓవర్ తొలిబంతికి నమన్ బౌల్డ్ అయ్యాడు. వికెట్ పడ్డప్పటికీ మరో ఎండ్‌లో ఉన్న సూర్యకుమార్ మరింత దూకుడుగా ఆడాడు. అవేశ్ ఖాన్ వేసిన 11 ఓవర్లలో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన సూర్య అర్ధశతకం (31 బంతుల్లో) చేశాడు. దీంతో 15 ఓవర్లు ముగిసే సరికి ముంబయి 143/3 పరుగులతో నిలిచింది. అవేశ్‌ఖాన్ బౌలింగ్‌లో 17వ ఓవర్ తొలి బంతికి సూర్య భారీ షాట్ కొట్టబోయి.. అబ్దుల్ సమద్‌కు చిక్కాడు. దీంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్య (28*: 16 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబయి విజయానికి 29 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు విజయం సాధిస్తుందని అంతా అనుకున్నారు. 19వ ఓవర్లో తొలి ఐదు బంతులకు కేవలం ఐదు సింగిల్సే వచ్చాయి. దీంతో ఇరుజట్లలోనే ఉత్కంఠ పెరిగింది. మరో బ్యాటర్ తిలక్ వర్మ (25: 23 బంతుల్లో 2 ఫోర్లు) పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. ఈక్రమంలో అదే ఓవర్‌లో రిటైర్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో క్రీజులోకి శాంట్నర్ వచ్చాడు. ఇక చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి హార్దిక్ సిక్స్ కొట్టాడు. రెండో బంతికి 2 పరుగులు తీశారు. తర్వాతి నాలుగు బంతుల్లో కేవలం ఒక సింగిలే తీశారు. దీంతో ముంబయి విజయం ముంగిట బోల్తాపడింది.

# మీ అయ్యాలొచ్చినా ఆపలేరు

- శోభాయాత్ర నిర్వహించి తీరుతా
- బీజేపీలో చెమ్చాగాళ్లకు పదవులు
- మేకప్ మ్యాన్ రాజ్యం నడుస్తుంది
- ఆయన మనుషులకే టికెట్లు, పోస్టులు
- మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును పార్టీ అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పాత సామాను ఎక్కువైపోయిందని.. వాళ్లను పంపించేయాలంటూ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్.. మరోసారి బహిరంగంగానే కీలక ఆరోపణలు గుప్పించారు. పార్టీలోని నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందంటూ సొంత పార్టీపైనే సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో మేకప్ మేన్, ఆఫీస్ టేబుల్ క్లీనింగ్ చేసే వాళ్లకే అవకాశాలు ఇస్తున్నారంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పరోక్షంగా సంచలన ఆరోపణలు చేశారు రాజాసింగ్. బీజేపీలో నిజమైన కార్యకర్తలకు, సీనియర్ నేతలకు అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని కీలక పోస్టులన్ని ఒక్క పార్లమెంట్ పరిధిలోని నాయకులకే వస్తున్నాయని అక్కస్సు వెళ్లగక్కారు. మిగతా పార్లమెంట్లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు లేరా? అంటూ నిలదీశారు. సీనియర్ నేతలను పక్కకు నెట్టేస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన రాజాసింగ్.. తమను గులాంగిరిలా చూడొద్దని హెచ్చరించారు. మరోవైపు.. తనను అడ్డుకోవడానికే గౌతమ్ రావుకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ మాట్లాడుతూ.. "హిందువులంతా ఒక్కటిగా రామరాజ్యం రావాలనే లక్ష్యంతో నేను శ్రీరామనవమి శోభాయాత్ర తీయబోతున్నాను. కానీ, నాపై ఎన్నో కేసులు పెట్టారు. అయినా, నేను భయపడేది లేదు. నా శోభాయాత్రను బలహీనపరిచేందుకు గౌతమ్ రావు మరో యాత్ర చేస్తున్నారు. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చారు. మీరు కాదు, మీ అయ్యలు కూడా వచ్చినా నా రామభక్తుల్ని ఆపలేరు." అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తికి అద్దం పడుతోంది. గత కొంత కాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే.. పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పార్టీలో తనపై వేధింపులు ఎక్కువవుతున్నాయని.. తట్టుకోలేకపోతున్నాని.. పొమ్మంటే పార్టీని వదిలేయటానికి తాను సిద్ధమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. పార్టీలో అవుట్ డేటెడ్ నాయకులు చాలా మంది ఉన్నారని వారికి రిటైర్మెంట్ ఇచ్చేయాలంటూ సంచలన లేఖ రాశారు. అయితే అప్పటి నుంచి రాజాసింగ్ మీద బీజేపీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరి.. ఇప్పుడు కూడా బహిరంగంగానే సంచలన ఆరోపణలు చేయటంతో..బీజేపీ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రాహుల్ .. జర దేఖో

- తెలంగాణలో ఏం జరుగుతుందో చూడండి
- రాజ్యాంగం నవ్వుల పాలు అవుతోంది
- బుల్డోజర్ల పాలన సాగుతున్నది
- మీరేమో మోడీని తిడతారు.. రేవంత్ పొగుడుతాడు
- మీ నీతిసూత్రాలు, సిద్ధాంతం తెలంగాణలో అమలవుతోందా?
- పార్టీ ఫిరాయింపులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు?
- రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ



**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో నియంత పాలన చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు రాహుల్ గాంధీ 'ప్రేమ్ కి దుఖాన్' అంటుంటే రేవంత్ మాత్రం.. తనదే అంతా అన్నట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు రేవంత్ పాలన, ప్రవర్తనపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. అందులో రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న వికృత పాలనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మీరు బోధిస్తున్న నీతి సూత్రాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను రేవంత్ తుంగలో తొక్కుతున్నాడని, ఒక నియంతలా పాలన సాగిస్తున్నాడంటూ వివరించారు హరీష్ రావు.

"మీరు రాజ్యాంగ విలువల గురించి దేశం మొత్తం తిరిగి మాట్లాడుతుంటే, రేవంత్ తన అనాలోచిత, అవగాహనరాహిత్యం వల్ల నిత్యం రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం చేస్తామని మీరు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు విరుద్దంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఇదే విషయంపై సుప్రీం కోర్టును సైతం అవమానపరిచే విధంగా అసెంబ్లీ లోపల, వెలుపల చేసిన రేవంత్ వ్యాఖ్యల పట్ల సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజ్ ను వ్యతిరేకిస్తున్న మీరు తెలంగాణలో రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ రాజ్ పాలనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఇక్కడ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్‌డోజర్లు పంపి పేద, మధ్య తరగతి ఇండ్లు కూలగొడుతున్నాడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఈ విధ్వంస పూరిత వైఖరి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరి వందల ఎకరాల్లో విధ్వంసానికి తెరతీసింది. జాతీయపక్షి నెమలి సహా ఇతర పక్షులు, జంతువులు తమ ఆవాసాలు కోల్పోయాయి. మరోవైపు ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ నినదిస్తున్న హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసుల దాష్టీకం అందరిని తీవ్రంగా కలిచి వేసింది. ఒక్క మీ కాంగ్రెస్ పార్టీ మినహా హెచ్ సీ యూ విషయంపై ఎన్ ఎస్ యూ ఐ సహా అన్ని పార్టీలు, వర్గాలు తీవ్రంగా ఖండించాయి. వ్యతిరేకించాయి. రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో హెచ్ సీ యూ సందర్శించిన మీకు అప్పటి మా ప్రభుత్వం ఎస్కార్ట్ ఇచ్చి, పోలీసు బందోబస్తు ఇచ్చి నిరసన తెలిపేందుకు అవకాశం కల్పించిందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను" అని తెలిపారు.


"ఆ సమయంలో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హెచ్ సీ యూ విద్యార్థులకు మీరు హామీ ఇచ్చిన విషయం గుర్తుందా? నేడు అదే యూనివర్సిటీలో మీ సీఎం రేవంత్ రెడ్డి ఇంత దుర్మార్గం చేస్తుంటే మీరు మౌనంగా ఉండటం సెంట్రల్ యూనివర్సిటీతో సహా యావత్ తెలంగాణను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీ యూలో విధ్వంస కాండను ఆపలేదు. హెచ్ సీ యూ విషయంలో మీరు, మీ పార్టీ మౌనంగా ఉండడానికి కారణం తెలపాలని హెచ్ సీ యూ విద్యార్థులు, యావత్ తెలంగాణ ప్రజల తరుపున మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం. మీరు క్రోనీ కాపిటలిజంకు వ్యతిరేకంగా మరియు అదానీ వ్యాపార విస్తరణపై దేశవ్యాప్తంగా గట్టిగా పోరాటం చేస్తుంటే, ఇక్కడ మీ ముఖ్యమంత్రి ఆదానీకి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారు" అని అన్నారు.

"ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ భూసేకరణ కోసం నల్గొండ జిల్లాలో రైతులపై పోలీసులు దాడి చేస్తే, మీరు మౌనంగా ఉండి పోయారు. ఫార్మా విలేజ్ పేరుతో పచ్చని పొలాల్లో చిచ్చు రేపి, ఆదివాసీ రైతులను చిత్రగొట్టి, బేడీలు వేస్తే మౌన మునిగా మిగిలిపోయారు. ఒకవైపు మీరు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే, మరోవైపు మీ ముఖ్యమంత్రి ఆయనను "బడే భాయ్" అని సంబోదిస్తున్నారు. ఇవన్నీ మీ అంగీకారంతో జరగుతున్నాయా, లేక మీకు తెలిసి కూడా మౌనం వహిస్తున్నారా? అనే దానిపై తెలంగాణ సమాజం మీ నుండి స్పష్టమైన వివరణ ఆశిస్తున్నది. మీరు ప్రవచిస్తున్న నీతి సూక్తులను మీ ముఖ్యమంత్రి మరియు మీ కాంగ్రెస్ ప్రభుత్వం పాటించే విధంగా తగు సూచనలు ఇస్తారని ఆశిస్తున్నాను" అని రాసుకొచ్చారు.

# సీతమ్మకు బంగారు చీర

- భద్రాద్రికి పంపనున్న నేతన్న హరిప్రసాద్
- చేనేత మగ్గంపై నేసిన బంగారు పట్టుచీర
- పదిరోజుల పాటు శ్రమించి తయారీ
- మూడేండ్లుగా చీరను తయారుచేస్తున్న హరిప్రసాద్

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**



చేనేతకు కేంద్రంగా మారిన సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ మరో సారి వార్తల్లోకి ఎక్కారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా భద్రాచలంలోని రామాలయం సన్నిధిలో జరగనున్న సీతారాముల కల్యాణానికి హరిప్రసాద్ సీతమ్మ వారికి బంగారు చీరను అందించనున్నారు. వైవిధ్యమున్న బంగారు, వెండి చీరలు నేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నెన్నో అవార్డులు పొందిన సిరిసిల్ల కార్మికుడు హరిప్రసాద్ ప్రత్యేకంగా డిజైన్ చేసి చేనేత మగ్గం పై నేసిన బంగారు పట్టుచీరను అందించనున్నారు. కల్యాణం సందర్భంగా రాముల వారికి కూడా పంచెను తన చేత్తో నేసి బహుమతిగా అందిస్తున్నానని హరిప్రసాద్ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు.

**పది రోజులు శ్రమించి...**

సిరిసిల్ల నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ పదిరోజుల శ్రమించి సీతమ్మ వారికి ప్రత్యేక బంగారు పట్టు చీరను నేశారు. చీర వేయడానికి 10 రోజుల పాటు శ్రమించానని హరిప్రసాద్ చెప్పారు. చీర కొంగులో భద్రాద్రి ఆలయ మూలవిరాట్ దేవతామూర్తులను వచ్చే విధంగా నేశారు. చీర కింది బార్డర్లో శంకు చక్ర నామాలు హనుమంతుడు గరుత్మంతుడు వచ్చే విధంగా పొందుపరిచి నేశారు. అంతేకాకుండా చీర మొత్తం కూడా శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే అనే శ్లోకం 51 సార్లు వచ్చే విధంగా నేయడం విశేషం.సీతమ్మ వారికి సిరిసిల్ల నేత కార్మికుడు బంగారు పట్టుచీరను బహుమతిగా ఇవ్వడం గొప్ప విశేషమని కోరుట్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోనే రాజేంద్రప్రసాద్ ప్రశంసించారు.

**వన్ గ్రామ్ గోల్డ్ జరి పట్టు దారంతో...**

చీరలో వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు దారాన్ని ఉపయోగించి ఏడు గజాల చీరను ఎనిమిది వందల గ్రాములు ఉండేవిధంగా నేశారు. ఇలా దేవతామూర్తులకు అరుదైన చీరలు నేస్తూ హరిప్రసాద్ పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ అరుదైన చీరలను ప్రభుత్వం కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని మా చేనేత కళను ప్రోత్సహించాలని హరిప్రసాద్ కోరారు. ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణానికి మా సిరిసిల్ల నేతన్నకు పట్టు వస్త్రాలు నేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరిప్రసాద్ ప్రత్యేకంగా కోరుకున్నారు.గత మూడు సంవత్సరాలుగా సీతారాముల కల్యాణానికి ప్రత్యేకమైన చీరలు నేస్తున్న హరి ప్రసాద్ ను పలువురు అభినందించారు.

# రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి కానుక

- ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు
- లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం ప్రారంభం
- పేదలకు నిజమైన బహుమతి అందజేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న శ్రీరామనవమి తరువాత రాష్ట్ర ప్రజలకు మరో శుభవార్త ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలోని ముఖ్యమైన "ఇందిరమ్మ ఇళ్లు" పథకం అమలుపై స్పష్టత ఇచ్చారు. శ్రీరామనవమి తరువాత లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని తెలియజేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**

తెలంగాణలోని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించింది. లబ్ధిదారులకు సంబంధించి జాబితాలు కూడా ప్రకటించింది. ఈ మేరకు.. ఫిబ్రవరి 21, 2025న నారాయణపేట జిల్లా అప్పక్కపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి విడత కింద 72,045 గృహాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శ్రీరామనవమి కానుక అందజేయనున్నట్టు తెలిపారు. శ్రీరామనవమి తరువాత నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు నిజమైన బహుమతి అని చెప్పారు. గత పాలకులు పేదల కోసం ఎటువంటి గృహ నిర్మాణం చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. దిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు సొంత గృహాలు అందించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకత కోసం ఆధునిక టెక్నాలజీని వినియోగించి, నిజమైన పేదలకు గృహ సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల గృహాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనట్లు వెల్లడించారు. మొత్తం 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# హెచ్‌సీయూ భూములపై కమిటీ

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ఇప్పటికే సర్కారుకు సుప్రీం చురకలు
- రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమం
- ఈ భూములపై మంత్రులతో ప్రత్యేక కమిటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో సంచలనంగా మారిన రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వ్యవహారంపై రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ భూములపై తీవ్ర స్థాయిలో వివాదం నడుస్తుండగా.. ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే విధిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూమి అంశంపై స్పష్టత తీసుకురావటానికి.. ప్రభుత్వం మంత్రులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉంటారు. ఈ త్రిసభ్య కమిటీ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు, ప్రజా సంఘాలతో సంప్రదింపులు జరుపనుంది. ఈ సంప్రదింపుల ద్వారా.. విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రజలకు ప్రభుత్వం లక్ష్యాలు, విధానాలు తెలియజేయటమే కాకుండా.. వాటిపై వచ్చే అభిప్రాయాలు తీసుకుని ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేకుండా వివాదాన్ని ఫుల్ స్టాప్ పెట్టాలని సర్కార్ యోచిస్తోంది. అయితే.. ఈ 400 ఎకరాల భూమిని గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించారని విద్యార్థులు, పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. కానీ.. ఆ భూములు ప్రభుత్వ స్థలాలుగా చెప్పుతూ.. వాటిని ప్రైవేట్ సంస్థలకు కేటాయించాలని చూస్తోందని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాలు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాయి. మరోవైపు..రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం.. ఆ 400 ఎకరాలు ప్రభుత్వానివేనని, యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని చెప్తోంది. అక్కడ అడవి కూడా లేదంటూ చెప్తోంది. ఈ స్థలాల్లో అభివృద్ధి పనుల ద్వారా రూ. 50,000 కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. ఈ ప్రదేశాన్ని టెక్ సిటీగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రులు ఇటీవల మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. అభివృద్ధికి వ్యతిరేకంగా కొందరు కుట్రలు చేస్తున్నారని, టెక్ సిటీ ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే.. ఈ భూమి వివాదంపై హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. కాగా.. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వందల ఎకరాల్లో ఉన్న చెట్లు నరికి వేయడం చిన్న విషయం కాదని, ఇది తీవ్రమైన అంశమని పేర్కొంది. ప్రభుత్వం చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటుందని ప్రశ్నించింది. తక్షణమే చెట్ల నరికివేతను నిలిపివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. అదనంగా, తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను భూమి పరిశీలన చేయించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ భూమి వివాదం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం అభివృద్ధిని కోరుకుంటోందా? లేక ఈ భూమిపై ఉన్న ఇతర హక్కులను పట్టించుకోవడం లేదా? అనేది త్వరలో స్పష్టమవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చదువులో మనం టాప్ ఉండాలె

- విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయండి
- వర్సిటీల్లో అక్కర్లేని కోర్సులు తీసేయండి
- విద్యావ్యవస్థలో ప్రక్షాళన అవసరం
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చండూరు,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**



చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు,రోడ్డు వెడల్పులో ఆస్తులు కోల్పోతున్న యజమానులతో కలిసి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు నిలిచిపోవడానికి కారణాలు పరిష్కరించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.దీంట్లో భాగంగానే తక్షణమే పెండింగ్ లో ఉన్న 400 మీటర్ల రోడ్డు వెడల్పు కు సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.రెండు కిలోమీటర్ల పొడవుతో చండూరు పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు 1600 మీటర్ల పొడవు వరకు పూర్తయ్యాయి.మిగిలిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వేయొచ్చు,ఆ తర్వాత రోడ్డు వెడల్పు లో ఇరువైపులా ఎంతమంది ప్రైవేట్ ఆస్తులు కోల్పోయే అవకాశం ఉంది అనే విషయాలకు సంబంధించి సమగ్రమైన రిపోర్టు అందజేయాలని అధికారులను ఆదేశించారు మనం శాశ్వతం కాదని మనం చేసే అభివృద్ధి శాశ్వతమని ఇప్పుడు చేసే రోడ్డు వెడల్పు పనులు రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు పనికొస్తాయని అన్నారు.రోడ్డు వెడల్పు అభివృద్ధిలో ఆస్తులు కోల్పోయే వారికి వీలైనంత వరకు ఎవరికి నష్టం కాకుండా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ రెండు కిలోమీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులే కాకుండా భవిష్యత్తులో 6 కిలోమీటర్లు ఉన్న చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు రోడ్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు చండూరు పట్టణంలో 60 ఫీట్ల వెడల్పుతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసుకోవాలని వీటితోపాటు రాబోయే 25 సంవత్సరాలకు సరిపడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ,ఎస్ ఈ వెంకటేశ్వర్లు,ఈ ఈ సత్యనారాయణ,మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకన్న తస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు,షాపులు కోల్పోతున్న యజమానులు, చండూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణానికి ముస్తాబైన సీతారాంపూర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం ):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్, గ్రామంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ, ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే సీతారామ కళ్యాణోత్సవానికి దేవాలయం ముస్తాబయిందని, దేవాలయ అర్చకులు, జోషి మధుకర్, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగవ తేదీన, సంప్రోక్షణ, మహాభిషేకం, సాయంత్రం పుట్ట బంగారం, ఐదవ తేదీన, ధ్వజరోహణము, సాయంత్రం ఎదురుకోళ్లు, ఆరవ తేదీన, ఆదివారం, శ్రీ సీతారామ కళ్యాణోత్సవం జరుగుతుందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి చేవెళ్ల శాసనసభ్యులు, కాలే యాదయ్య, ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నట్లు, జోషి మధుకర్ పేర్కొన్నారు, అదేవిధంగా, దేవాదాయ, ధర్మాదాయశాఖ, ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణానికి విచ్చేయుచున్న భక్తులకు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సుమారు పదివేల మంది ప్రజలు విచ్చేయునున్నట్లు, అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. మంచినీటి సౌకర్యం, అన్న ప్రసాదం, పూర్తి బాధ్యతలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు.



## రూ.9 లకే చీర అంటూ చీప్ పబ్లిసిటీ.. మండుటెండలో సైతం ఎగబడిన జనం

**వికారాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**రూ.9 కే చీరా అనడంతో వేల సంఖ్యలో మహిళలు తరలి రావడంతో షాపింగ్ మాల్ ముందు గందరగోళం ఏర్పడి చివరికి మహిళలు గొడవకు దిగిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఒక ప్రముఖ షాపింగ్ మాల్ ఓపెన్ అయ్యింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ తార అనసూయ, స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ లు వచ్చి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్న చీప్ పబ్లిసిటీ కోసం ఆరాటపడిన సదురు షాపింగ్ మాల్ నిర్వాహకులు రూ.9 కే చీర అంటూ దిగజారుడు పబ్లిసిటీకి పాల్పడ్డారు. అది కూడా ఒక్కరోజు మాత్రమే అని ఊరూరా తిరిగి ఆటోలద్వారా మహిళలను పెట్టి పబ్లిసిటీ చేశారు. ఇంకేముంది ఉదయం 6 గంటలకే జిల్లాలోని అనేక గ్రామాలకు చెందిన మహిళలు షాపింగ్ మాల్ దగ్గరకు చేరుకొని క్యూ కట్టారు. ఉదయం 10 గంటలకు షాపింగ్ మాల్ ఓపెన్ చేసిన ముఖ్య అతిధులు వచ్చేవరకు శారీలు ఇవ్వలేదు. 12 గంటలు అవుతుండగా బారి ఎండలో చీరాల పంపిన మొదలు పెట్టారు. అప్పటికే వేల సంఖ్యలో అక్కడికి చేరిన మహిళలను కంట్రోల్ చేయడం పోలీసులకు కూడా సాధ్యం కాలేదు. వికారాబాద్ జిల్లా ప్రజలే కాకుండా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, శంకర్ పల్లి మండలాల ప్రజలు కూడా భారీ ఎత్తున రావడంతో వికారాబాద్ పట్టణంలో ఎక్కడ చూసిన మహిళలే కనిపించారు. ఉచిత బస్సు సౌకర్యం ఉండడంతో ఏ బస్సు చూసిన మహిళలతో నిండిపోయింది. దాంతో దాదాపు 3000 మందికి మాత్రమే చీరలు ఇచ్చిన నిర్వాహకులు చీరలు అయిపోయాయని చేతులెత్తేశారు. చీరలు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి వెళ్ళేది లేదని మహిళలు షాపింగ్ మాల్ ముందే నిలబడ్డారు. కొద్దిసేపు ఒక గ్రౌడ్ లోకి మహిళా లందరిని తీసుకెళ్లి చీరలు ఇవ్వగా అక్కడ ఒకరిపై ఒకరు పడి కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కొందరు మహిళలు అస్వస్థతకు గురికాగా, కొందరి బంగారు ఆభరణాలు పోయాయని లబోదిబో మన్నారు. అయినా కూడా కొందరు మహిళలు రాత్రి 7 గంటల వరకు షాపింగ్ మాల్ ముందునుండి కదలలేదు. దాంతో చేసేది లేక చివరికి షాపింగ్ మాల్ మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా మహిళలు అక్కడి నుంచి వెళ్లకపోవడంతో సహనం కోల్పోయిన పోలీసులు లాఠీ ఛార్జ్ చేస్తామని, లేదంటే పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని భయపెట్టి అక్కడి నుండి తరిమేశారు.

**షాపింగ్ మాల్ కు సెక్యూరిటీ గార్డుల డీఎస్పీ..!**

రూ.9 కే చీర అనగానే వేల సంఖ్యలో మహిళలు తరలి వస్తారని ఊహించని యాజమాన్యం సరైన బందోబస్తు ఏర్పాటు చేయలేదు. పైగా ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో తొక్కిసలాట జరిగింది. కొందరు మహిళలు చిన్న పిల్లలను ఎత్తుకొని రావడంతో ఊపిరాడక అనేక ఇబ్బందులు పడ్డారు. దాంతో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి షాపింగ్ మాల్ ముందు సెక్యూరిటీ గార్డుల పనిచేశారని విమర్శలు వినిపించాయి. పోలీస్ స్టేషన్ ను గాలికి వదిలేసిన వికారాబాద్ పోలీసులు అందరూ షాపింగ్ మాల్ కు కాపలా ఇవ్వడం విశేషం. డీఎస్పీ స్థాయి వ్యక్తి ముఖ్యమైన కేసులను వదిలి షాపింగ్ మాల్ కు కాపలా కాయడం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకు రూ.9 చీర ఇవ్వడానికి షాపింగ్ మాల్ యజమానులు పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నారో లేదో తెలియదు. ఒకవేళ ఇచ్చిన వారు ఎందుకు ఇచ్చారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులు స్టేషన్ లో పోలీసులు ఎవరు కూడా అందుబాటులో లేకపోవడంతో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్టేషన్ ముందు పడిగాపులు కాసి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి ఇంటికి వెళ్ళిపోయినా పరిస్థితి ఏర్పడింది.



## రోడ్డు పైకి గుర్రపు డెక్క.... రాకపోకలకు అంతరాయం



**వలిగొండ,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం ):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరులో విస్తారంగా వర్షాలు పడడంతో వాన నీటితో గొర్రెపుడెక్క రోడ్డుపై విస్తరించడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వలిగొండ మండల ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు.భవిష్యత్తులో వాన నీటిప్రవాహము వలన రోడ్డు మార్గాన్ని క్రమబద్ధీకరించవలసిందిగా,ఈ రోడ్డు బ్రిడ్జి నిర్మించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గురుకుల పాఠశాలలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04 ( ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకొనే విద్యార్థులు గురువారం రోజు వెలువడిన తెలంగాణ రెసిడెన్షియల్ (గురుకులం) లో ప్రవేశలో ప్రతిభ కనపరిచారు.చదివింది ప్రభుత్వ పాఠశాలలో విద్యలో మాత్రం ఏంతో చురుకైన వారు.కుర్మ గూడెం గ్రామానికీ చెందిన రాచకొండ సాక్షీ తండ్రి పరమేష్,కొమ్ము గమ్యశ్రీ తండ్రి జంగయ్య, పంగరెక్క పునీత్ సాయి తండ్రి యాదగిరి, అనంతల సాయి కుమార్ తండ్రి లక్మయ్య, బాలగొని ప్రణీత్ తండ్రి మల్లేష్,గుండుమల్ల మనింద్ర తండ్రి నరసింహా, వారి పిల్లలు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలో ప్రవేశం దొరికినందుకు వారి తల్లితండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంశీకృష్ణ కి ఉపాధ్యాయురాలు జ్యోతి కి ప్రతేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని వారి కృషి వల్లనే మా పిల్లలకు విద్య నైపుణ్యాలు మెరుగు పడ్డాయి అని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య తక్కువగా వుంది అని గ్రామం లోని పిల్లలు చాల వరకు ప్రైవేటు పాఠశాలకు వెళుతున్నారు. అని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడీ లేకుండా ఆటలు అడుకోవడని పాఠశాలల్లో క్రీడ మైదానం మరియు అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది అని తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వా పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.



## ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి : గవర్నర్

**శంకర్ పల్లి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, సేంద్రియ వ్యవసాయం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సేంద్రియ వ్యవసాయం అవగాహన కల్పించడానికి సేంద్రియ రైతు సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవా వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయాన్ని అనుసరించడం లో ప్రకృతి సంరక్షించబడంతో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి ఆధారిత సేంద్రియ వ్యవసాయని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. తాను త్రిపుర లో మంత్రి గా పనిచేసినపుడు సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించానని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, సతీష్ రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మిస్సయిన రామకృష్ణ ఎక్కడ ?

**ఏలేశ్వరం,ఏప్రిల్ 04 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలంఇటీవల పుల్లలు నరికాడంటూ రాజవొమ్మంగి ఫారెస్ట్ ఆఫీస్ చుట్టూ సుమారు 15 రోజులు ఫారెస్ట్ అధికారులు తిప్పిన సింబోతుల రామకృష్ణ గత నెల 26న కనబడకపోవడంతో అతని భార్య గిరిజన మహిళ లక్ష్మీపార్వతి హైకోర్టును ఆశ్రయించిన తరుణంలో ఫారెస్ట్ అధికారులు అదే రోజు సాయంత్రం తన ఇంటికి వెళ్లి రామకృష్ణ భార్యతో బలవంతపు సంతకాలు చేయించుకున్నారని ఆమె నా భర్తను ఫారెస్ట్ అధికారులే కిడ్నాప్ చేశారంటూ అదే రోజు రాత్రి ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసేందుకు వస్తే మరుసటి రోజు తనకు రసీదు ఇచ్చిన సంగతి పలు పత్రికలలో వచ్చింది.దీనిని పరిగణంలోకి తీసుకున్న పోలీసులు శుక్రవారం ఉదయం నుండి ఓ పాంప్లెట్ మర్రివీడు పంచాయతీ పరిమితడక చుట్టుపక్కల గ్రామాలలో పంపిణీ చేస్తున్నట్లు పలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో అసలు రామకృష్ణ ఏమయ్యాడు అనే సందిగ్ధంలో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.అయితే పోలీసులు పంచి పెడుతున్న పాంప్లెట్లో సింబోతుల రామకృష్ణ కనబడుటలేదు అతని ఆచూకీ తెలిసిన వారికి రూ.10 వేలు పారితోషకం ఇచ్చి ఆచూకీ తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని పాంప్లెట్ ద్వారా ప్రచారం చేస్తున్నారు.ఈ కోవలో అసలు సింబోతుల రామకృష్ణ ఉన్నారా ,ఏమైనా అయ్యారా ఈ గందరగోళం ఎప్పటిలోగా ముగుస్తుంది అనే సందీప్తలో పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**తుర్క కాషా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్.**

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం ):**యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామంలో ముస్లీం మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన సమవేశానికి ముఖ్య అతిథిగా తుర్క కాషా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మంత్రి వర్గంలో ముస్లీం మైనారిటీ లకు చోటు లేదు.త్వరలో ఏర్పడే మంత్రి వర్గ విస్తరణలో ముస్లీం మైనారిటీ వర్గాలకు చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం లో ముస్లిం మైనారిటీల పాత్ర చాలా పెద్దది అని అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి 94% శాతం ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించింది అని ఆయన అన్నారు.కావున త్వరలో ఏర్పడే మంత్రి వర్గ విస్తరణ లో అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి ముస్లీం మైనారిటీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మైనారిటీ నాయకులు జానీ,హైమత్, గాలిబ్,రహీమ్,నసీరుద్దీన్, షరీఫ్,నజీర్,సలీం,మదార్ సాబ్,జహీరోద్ధిన్,వలి పాషా, కరీం,జిలానీ తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో అవి"నీతి" అధికారి..

**పటాన్ చెరు ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** పటాన్ చెరు నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ పరిధిలో గుమ్మడిదల ఏఈగా పనిచేస్తున్న రవి కిషోర్ ఏసీబీకి చిక్కాడు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఇరిగేషన్ ఎన్వోసీ పొందేందుకు సంతోష్ అనే వ్యక్తి ఏఈఈ రవి కిషోర్ ను సంప్రదించాడు. అయితే నిరభ్యంతర పత్రం జారీ చేసేందుకు గాను ఆ అధికారి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు సంతోష్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ అవినీతి అధికారి ఆట కట్టించడానికి పక్కా స్కెచ్ వేశారు. బాధితుడు సంతోష్ ను పంపించి పటాన్ చెరు ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏఈఈ రవి కిషోర్ కి రూ.లక్ష నగదును లంచంగా ఇప్పించారు. బాధితుడు లంచమిస్తుండగా సదురు అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కార్యాలయంపై దాడి చేయడంతో మిగతా అధికారులు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తుంది. ఏఈ రవి కిషోర్ నుంచి లక్ష రూపాయలు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## మద్దిమడుగు హనుమాన్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందుకున్న నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతులు..

**నాంపల్లి,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**నాగర్ కర్నూలు జిల్లా,పదర మండలం పరిధిలో గల మద్దిమడుగు గ్రామంలో గల అత్యంత ప్రసిద్ధి చెందిన,భక్తుల కోరికలు తీర్చే శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానంలో తేదీ 10/04/2025 నుండి 12/04/2025 వరకు జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలకు దేవస్థాన కమిటీ చైర్మన్ దేశవత్ రాములు,దేవస్థాన ప్రధాన అర్చకులు వీరయ్య,చందు నాయక్ హైదరాబాద్ లోని తన నివాసం లో నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతులను కలిసి వారికి హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మద్దిమడుగు ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలకు ఆహ్వానం అందుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, స్వామి వారికి సేవ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.



# రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తాం;ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రజా పాలన లో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుంది అనడానికి నిదర్శనం ఈ సన్నబియ్యాన్ని అందించడమేనని ఆన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అవి తినకుండా అమ్ముకునేవారని అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వమే సన్నబియానిని అందించి వారు తినడానికి వీలుగా ఉండే అవసరమైన బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు వున్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందించి నేడు వారి కండ్లల్లో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు.త్వరలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.సన్న బియ్యంతో పాటు నిత్యవసర పలు వస్తువులను ఉచితంగా లేక చౌక ధరలు అందించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులు తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం అందించే మద్దతు ధర రైతులకు లభిస్తుందన్నారు. దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా ధాన్యానికి మద్దతు పొందాలని ఆయన తెలిపాడు.మండలంలోని గానుగపల్లి గ్రామంలో బయటపడ్డ నకిలీ మద్యంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని దానికి కారణమైన వారందరినీ కఠినంగా శిక్షిస్తామన్నారు . బెల్ట్ షాపుల విషయంలో తను కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్,తాసిల్దార్ దేవా సింగ్ ఎంపీడీవో రామకృష్ణ శర్మ, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి,మాజీ జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ ,రెడ్డి పూల వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కల్లేడి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం**

**మాక్లూర్,ఏప్రిల్ 04 (ప్రజాక్షేత్రం):**ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు,చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం ,బాల్యం,స్మృతులు, కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల అవరణం కోలాహలంగా మారింది.ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కల్లేడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000OIవిద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 25సం "ల తర్వాత శుక్రవారం ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు,ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు,వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది.ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**పెద్దపల్లి,ఏప్రిల్04(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173 లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని,ఏప్రిల్ 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మంథని మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4),329(3) సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని,ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపాడు.



# తెలంగాణలో.. బర్డ్ ఫ్లూ విజృంభణ! ఆ ప్రాంత వాసులు జాగ్రత్త

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఆగడం లేదు. ఏపీలో ఇటీవల పల్నాడు జిల్లా నర్సరావుపేటలో రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూతో ప్రాణాలు కోల్పోయింది. తెలంగాణలోనూ ఓ మహిళ బర్డ్ ఫ్లూతో మరణించింది. తెలుగు రాష్ట్రాల్లో తొలుత వేగంగా విస్తరించిన బర్డ్ ఫ్లూ మధ్యలో కొంత తగ్గుముఖం పట్టింది. తాజాగా మళ్లీ విజృంభిస్తుంది. ముఖ్యంగా తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ విస్తరణ కలకలం రేపుతోంది. ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు చుట్టు పక్కల ఉన్న నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ వ్యాధి విస్తరణ ఆందోళన కల్గిస్తుంది. తాజాగా పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల మండలాల్లో కోళ్ల ఫామ్ లలో వేలాది కోళ్ల మృత్యువాతకు కారణమైన బర్డ్ ఫ్లూ ఇప్పుడు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి విస్తరించింది. బాట సింగారంలో ఓ పౌల్ట్రీ ఫామ్ లో వేల కొద్దీ కోళ్లు మృత్యువాత పడ్డాయి. అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించి, బర్డ్ ఫ్లూ అని నిర్ధారించారు. పశువైద్య, పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆ ఫామ్ వద్ద కోళ్లను చంపి మట్టిలో పూడ్చిపెడుతున్నారు. కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దని అధికారుల ఆదేశించారు. ఆ కోళ్ల ఫామ్ సామర్థ్యం 36 వేల కోళ్లు కాగా, అందులో ఇప్పటికే వేలాది కోళ్లు మరణించాయి. మరో 17,521 కోళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటితో పాటు చనిపోయిన కోళ్లను జేసీబీతో గుంత తీసి పూడ్చి పెట్టారు. వేల కోళ్ల మృతితో భారీ ఆస్థి నష్టంతో పౌల్ట్రీ ఫామ్ యజమానులు తీవ్ర విచారంలో మునిగారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణతో అప్రమత్తమైన వైద్యశాఖ అధికారులు బాటసింగారానికి కిలో మీటరు పరిధిలో ఉన్న అన్ని పౌల్ట్రీల్లో కోళ్లను అధికారులు పూడ్చిపెట్టాలని సూచించారు. 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవాటిల్లో నమూనాలు సేకరిస్తున్నారు. గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి, ఎవరైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలతో ఉన్నారా అన్న వివరాలు సేకరిస్తున్నారు.



# శ్రీరామనవమి అన్నప్రసాదానికి శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్ వితరణ

**నాలుగు బియ్యం బస్తాలు చొప్పున ఆలయాలకు పంపిణీ**

**విశాఖపట్నం,ఆరిలోవ,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**ఆరిలోవ గాంధీ నగర్ చెందిన శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్ చేసిన ప్రకటన మేరకు ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు) శ్రీరామనవమి వేడుకల అన్నప్రసాదానికి 9 నుంచి 13 వ వార్డు వరకు సీతారామ కళ్యాణం లో అన్నదానాన్ని నిర్వహించే వారికి నాలుగు బియ్యం బస్తాలు చొప్పున ఇస్తామని తెలిపిన విషయం విదితమే.ఈ మేరకు శుక్రవారం ఈ ఐదు వార్డుల పరిధిలోని కొన్ని ఆలయాలకు నాలుగు బియ్యం బస్తాలు చొప్పున అందజేయడం జరిగింది. తొమ్మిదో వార్డు పరిధిలోని హనుమంతువాక భక్తతుకారం రామాలయం,అదే వార్డులోని పెద్దగదిలి సింహగిరి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం,పదో వార్డ్ లోని ఇందిరానగర్ రామాలయం, 12వ వార్డు పరిధిలోని పెద్దగదిలి ఈశ్వరి దేవినగర్ ఆంజనేయస్వామి ఆలయం, 11వ వార్డు పరిధిలోని చిన్నగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయం, 13 వ వార్డు పరిధిలోని చిన్నగదిలి శ్రీ లలితా దేవి ఆలయం 4 బియ్యం బస్తాలు చొప్పున ఆలయ నిర్వాహకులకు స్వయంగా ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు తీసుకొని వెళ్లి ఆలయాలవద్ద అందజేయడమైనది.





# ఎర్రవల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందేబోయిన వెంకటేష్ యాదవ్

**ఎర్రవల్లి,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల పరిధిలోని పుటాన్ దొడ్డి,సాసనులు, గార్లపాడు గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందేబోయిన వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను కూడా నెరవేర్చుతామని తెలిపారు.ఇది వరకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రుణమాఫీ,జాబులు,ఫ్రీ కరెంట్,ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇల్లు హామీలు నెరవేర్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షంషీర్, శ్రీనివాసులు,కాంగ్రెస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం ఎంతో సంతృప్తినిచ్చిందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సన్న బియ్యం తీసుకున్న నకిరేకల్ పట్టణానికి చెందిన లబ్ధిదారుడు వల్లాల సైదులు లక్ష్మమ్మ దంపతుల ఇంట్లో ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం భోజనం చేశారు. ఎంతో ఆనందంగా సన్న బియ్యంతో వండిన భోజనం వారు వడ్డించడం, అదే సమయంలో వారి కళ్లలోని ఆనందం చూస్తుంటే జీవితం ధన్యమైంది అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిరుపేద ఇంట్లో సన్నబియ్యం భోజనం ఉండాలనే లక్ష్యంతోనే పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అదే విధంగా అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వల్లాల సైదులు, లక్ష్మీ దంపతులు తమకు ఇల్లు లేదని ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.



# కొండాపూర్ తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బి.అశోక్.

**కొండాపూర్,ఏప్రిల్ 04 (ప్రజాక్షేత్రం):**

బదిలీల్లో భాగంగా సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్ గా విధులు నిర్వహించిన బి.అశోక్ కొండాపూర్ మండలానికి తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ ఏ.అనిత పంచనామా సరిగ్గా లేకుండానే పౌతీ మార్పిడి చేసినందున నారాయణఖేడ్ కు బదిలీ వేటు పై వెళ్లారు.ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన తాసిల్దార్ బి.అశోక్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు,కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు.సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ,ఏప్రిల్ 04 (ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పేద ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదములు చెప్పారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, సీనియర్ నాయకులు బండారు నరసింహారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మాజీ సర్పంచులు జింకల దానయ్య, చెన్నయ్య, పోలేపాక నరసింహ,రేషన్ డీలర్లు కాదరి శీను,పురం అండాలు అంజయ్య,గ్రామ శాఖ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రామాలయం అభివృద్ధికి వాసుపల్లి విరాళం

**రామభక్త సేవా సంఘానికి రూ.10 వేలు అందజేత**

**విశాఖ,దక్షిణం,ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**జీవీఎంసీ పరిధి 36వ వార్డు రంగిరేజు వీధి లో గల రామాలయ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.10 వేలు విరాళం అందించారు. ఆశీల మెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం రామభక్త సేవా సంఘం అధ్యక్షుడు కనకరాజు కు సొంత నిధులతో పదివేల నగదును అందజేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సీతారామ కాశీ విశ్వేశ్వర,షిరిడి సాయిబాబా మందిర్ లో ప్రతి ఏటా వైభవంగా శ్రీరామనవమి వేడుకలు జరుగుతాయన్నారు. పురాతనమైన ఈ ఆలయం దర్శించుకునేందుకు భక్తులు వేలాదిమందిగా వస్తుంటారు. ఆలయ స్లాబ్ శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణానికి సాయం అందించడం జరి గిందన్నారు సంఘం అధ్యక్షుడు వంగలపూడి కనకరాజు మాట్లాడుతూ సహాయ కార్యక్రమంలో ముందుండే వాసుపల్లి గణేష్ కుమార్ విరాళం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం వాసుపల్లి గణేష్ కుమార్ సహాయ సహకారాలు అందిస్తుంటారని అన్నారు. గతంలో అన్నదాన ప్రసాదానికి రూ.25 వేలు అందించారని గుర్తు చేశారు. రామాలయంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకి అడిగిన వెంటనే ఇచ్చే సహృదయ దాత వాసుపల్లి గణేష్ కుమార్ కి సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ భక్త సేవా సంఘం ప్రతినిధులు, 29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు ,30వ వార్డ్ అధ్యక్షులు దశమంతలు మాణిక్యాలరావు,31వ వార్డ్ మరియు సౌత్ ఆర్టిఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 33వ వార్డ్ అధ్యక్షులు ముట్టబతుల రమేష్,35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్,సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు,చంద్ర మౌళి, అజయ్,వాసుపల్లి రాజు, చేపల రాజు,సాగర్, రామరాజు,దూడ అప్పారావు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.



# పేదలు సన్న బియ్యం భోజనం కోసమే సన్న బియ్యం పథకం ప్రారంభించాం

- దొడ్డు బియ్యం అందిస్తే తక్కువ ధరకు అమ్మేవారు
- ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తది
- పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** పేద ప్రజలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలి అనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లాలోని పాన్గల్ మండలంలో రేమద్దుల, కిష్టాపూర్ తాండా, గోప్లాపూర్, అన్నారం గ్రామంలో జాతీయ ఆహార ఉత్పత్తి కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు రేషన్ షాపు ద్వారా పేదలకు ఉచితంగా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే వాటిని తక్కువ ధరకు అమ్ముకునే వారని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల పై ఉచితంగా నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేసే అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడినాటికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి పోయిందన్నారు. 65 సంవత్సరాల్లో 21 మంది ముఖ్యమంత్రి కేవలం 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని వెల్లడించారు. ఈ అప్పులకు ప్రతినెల వడ్డీ చెల్లించడానికి 6,000 కోట్లు చెల్లించడం జరుగుతుందన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించి శంకర్ పల్లి ఏఎంసి డైరెక్టర్లు

**శంకర్ పల్లి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండలం లోని రైతులు వాళ్లు పండించినటువంటి ఉల్లిగడ్డ అందరు తీసుకొచ్చి మార్కెట్లో బీట్లకు పెడితే వారికి గిట్టుబాటు ధరలతో పాటు మార్కెట్ యాడలో కూడా విక్రయాలు జరగడం ద్వారా లాభాలు ఉండే అవకాశం ఉంటుంది. మార్కెట్ యార్డులో రైతులకు కావలసినటువంటి త్రాగే నీరు సరిగలేక ఫిల్టర్ కూడా పనిచేయడం లేదని తెలుసుకోవడం జరిగింది. దీనితోపాటు సేంద్రియ ఎరువులు తయారుచేసి వ్యవసాయదారులకు సేంద్రియ ఎరువులు ఎలా తయారు చేయాలి అనే పరికరాలను, గోదాంలో రైతులు పండించిన పంటలు లేక ఖాళీగా పడి ఉన్న గోదామును పరిశీలించడం జరిగింది. శంకర్ పల్లి మండలం మార్కెట్ కు సంబంధించినటువంటి రైతులు వాళ్లు పండించినటువంటి పంటలను హైదరాబాద్, పటాన్చెరు, సంగారెడ్డి, చేవెళ్ల పంపించి అక్కడ అమ్ముకోవడం జరుగుతుంది. గ్రామాలలో ఉన్న రైతులను గ్రామ గ్రామముగా చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా చేపట్టాలని అతి తొందరలో మార్కెట్ కమిటీ మీటింగ్ పెట్టి తదుపరి ప్రణాళికను తయారు చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, యాదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సుశీల శంకర్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, మార్కెట్ ఆఫీసు సిబ్బంది. పాల్గొనడం జరిగింది.



## శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.




## మృతుని కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం.

**మంథని,ఏప్రిల్04(ప్రజాక్షేత్రం):**

ఇటీవల అకాల మరణం చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు శుక్రవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.వివరాల్లోకి వెళ్తే మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు.విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు.భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రునితో గడిపిన క్షణాలు,మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు.శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఢిల్లీ (ఆర్కెస్ట్రా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సూర్యాపేటలో ఐటీ హబ్ పునరుద్ధరించాలి.

- సూర్యాపేటలో ఐటీ హబ్ పునరుద్ధరించాలి.
- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 04 (ప్రజాక్షేత్రం):** సూర్యాపేటలో ఐటి హబ్ ఇండస్ట్రియల్ పార్కులు పునరుద్ధరించాలి. సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్కులు తిరిగి పునరుద్ధరించాలని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఐటి హబ్ ను ఎన్నికలకు ముందు లాంచనంగా ప్రారంభించింది ఎన్నికలలో ప్రభుత్వం మారడంతో నూతన ప్రభుత్వానికి ప్రాధమ్యాలు మారిపోవడంతో ఐటి హబ్ పూర్తిగా గాలికి వదిలేసినట్లయింది. నిజానికి ఐటీ హబ్ ఏర్పాటు చేయడానికి రెండేళ్ల కృషి ఉంది అందులో యూఎస్ లో ఉన్న అనేక కంపెనీలను సూర్యాపేటలో పెట్టడానికి ఒప్పించడం వాటిలో దాదాపు దాదాపు 10 కంపెనీలు ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం అంగీకరించడం తో ఐటీ హబ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సెంటీఫోర్స్ సంస్థ నిర్వాహకులు రజనీకాంతు సంఘాని ఐటీ హబ్ కోసం తీవ్రంగా ప్రయత్నించి ఓ మేరకు విజయం సూర్యాపేట సమీపంలో ఉన్న బాల్యంలో గ్రామానికి చెందిన రజనీకాంత్ సూర్యాపేటకు తన వంతుగా ఏదైనా ఒక నిర్మాణాత్మక కార్యక్రమంనీ సాధించాలని ఐటి హబ్ ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో విస్మయానికి గురి అయ్యారు ఇటీవల అమెరికా టూర్ లో రజనీకాంత్ సూర్యాపేటలో ఐటి హబ్ తిరిగి ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కూడా విన్నవించుకున్నాడు. తిరిగి ముఖ్యమంత్రి గారు కూడా త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కావున దాన్ని తిరిగి పునర్ ప్రారంభించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో ఆ కోరిక నెరవేరాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కోసంపెట్టడం కలెక్టరేటు ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ యాప్ ను తీసేశారు. అలా తీయడం వల్ల సర్టిఫై కాపీలు ఆన్లైన్లో రావట్లేదు. అవి బ్యాంకు లోన్ గాని వ్యక్తిగత పనులకు గాని అవసరం ఉంటది. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. ఫ్లాట్లకు పది వేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి ఆన్లైన్లో ఆప్షన్ తీసుకోవట్లేదు. అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ద్వారా గతంలో ఇంటి నెంబర్ ఇచ్చి అధికారులు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో రిజిస్ట్రేషన్లు కాక యజమానులు ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. అన్నారు. అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం కృష్ణానగర్లో గతంలోనే 8 గుంటల స్థలాన్ని గుర్తించారని ,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వస్తువులు కల్పించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్ అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టేటి కిరణ్ పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ రాపర్తి జానయ్య వెంకన్న రాపర్తి జానయ్య యాదగిరి రెడ్డి నరసయ్య నీల య సారగండ్ల కోటేషతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి – గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్

**శంకర్ పల్లి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** సమాజంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని గురువు యొక్క స్థానం గొప్పదని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. గోపులారం పాఠశాలలో 12 సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్లిన గోపులారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్త పాప గారి ఆశీర్వాదం తెలుగు ఉపాధ్యాయులు వి వి బి లక్ష్మణ శాస్త్రి లను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పొడవు శ్రీనివాస్ మాట్లాడుతూ .. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చక్కటి విద్య బోధనలు చేశారని అన్నారు. వారి బోధనలో ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించారని, విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల అభివృద్ధికి కృషిచేసారని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం రామ్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ లతో కలిసి మాట్లాడుతూ 12 సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు సమాజ నిర్మాణంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకునేలా తమ సేవలను అందించాలని ఇలా బదిలీపై వెళ్లడం బాధాకరమే గాని ఉద్యోగులకు తప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా గోపులారం పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు ఐబీఎస్, ఐఎఫ్ఎచ్ఇ ఎంతగానో సహకరించారని ఇంతటి ఘన సన్మానం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలందరూ చక్కగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మంచి అలవాట్లతో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తెచ్చేలా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహారాజ్ పెట్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అంజయ్య గోపులారం పాఠశాల ఉపాధ్యాయులు రాజు, బాలమణి, హేమలత, సరిత లతోపాటు మాజీ వార్డు సభ్యుడు చీమల సురేందర్ గ్రామ పెద్దలు మాణిక్య రెడ్డి, యువకులు నరసనోళ్ల రామచందర్, టీజీ రవి, చాకలి సత్తయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం..






**హైదరాబాద్, ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం eKYC ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు eKYC పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. eKYC పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. eKYC ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.

## కదులుతున్న రైలులో మైనర్ బాలికపై వేధింపులు.. పోక్సో కేసు నమోదు




**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** కదులుతున్న ట్రైన్ లో మైనర్ బాలికను లేంగిక వేధింపులకు గురిచేసిన దుండగుడికి సికింద్రాబాద్ పోలీసులు బుద్ధి చెప్పారు. ట్రైన్ లో బాత్రూమ్ వద్ద దుండగుడు బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ తన ఫోన్ లో వీడియోలను చిత్రీకరించాడు. రక్సౌల్‌సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్తుండగా కేల్జార్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి తండ్రి సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలిక కుటుంబసభ్యులు ఫిర్యాదుతో వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేశారు.


## హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ మహాసభ గురించి నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జన సమీకరణతో పాటు పలు కీలక అంశాలపై కేసీఆర్ వారితో చర్చించారు. పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో రోజుకు రెండు ఉమ్మడి జిల్లాల నేతలతో కేసీఆర్ సన్నాహక సమావేశాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్, వాణిదేవి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్‌రెడ్డి, మెతుకు ఆనంద్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్, ముఠా జైసింహా, మాజీ చైర్మన్ క్రిశాంక్ మన్నెతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ బెట్టింగ్ యాప్లపై సిట్ దర్యాప్తు స్పీడప్..!!




- డీజీపీ ఆఫీస్లో తొలి సమావేశం
- బెట్టింగ్, గేమింగ్ యాప్స్ కట్టడికి ప్రణాళికలు
- రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్న సిట్
- సీఐడీ చీఫ్ శిఖాగోయల్ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కట్టడికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన బెట్టింగ్ కేసులు, బాధితుల ఆత్మహత్యలు చేసుకున్న కేసుల ఆధారంగా ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టింది. ఈ మేరకు సీఐడీ చీఫ్ శిఖాగోయల్ ఆధ్వర్యంలో గురువారం మొదటి సమావేశం జరిగింది. బెట్టింగ్, గేమింగ్‌పై ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ నాలుగు రోజుల కింద ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఐజీ ఎం.రమేశ్ రెడ్డి నేతృత్వంలో ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్‌తో సీఐడీ చీఫ్ సమావేశం నిర్వహించారు. సిట్ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు. దర్యాప్తులో ప్రధానంగా బెట్టింగ్ యాప్స్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై డిస్కస్ చేశారు.

**కేసుల దర్యాప్తుకు స్పెషల్ ఫార్మాట్**

బెట్టింగ్ యాప్స్ ప్రకటనల్ని నిషేధించడంతో పాటు రాష్ట్రంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అవసరమైన మార్పులు చేయడం సహా తదితర విషయాలపై సిట్ దృష్టి సారించింది. యాప్స్ కట్టడికి అనుసరించాల్సిన విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ యాప్‌స్‌కు సంబంధించి నమోదైన కేసులతో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. కేసుల దర్యాప్తునకు ప్రత్యేక ఫార్మాట్ రూపొందించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే బెట్టింగ్ కేసులు దర్యాప్తు జరుపుతున్న అధికారులతో త్వరలోనే సిట్ మరోసారి సమావేశం నిర్వహించనున్నది. పోలీసులతో పాటు ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల సహకారంతో బెట్టింగ్ యాప్స్ కట్టడిపై సమగ్ర నివేదిక రూపొందించి 90 రోజుల్లోగా డీజీపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ నివేదిక అందజేయనున్నది.

## గురుకుల ఎంట్రన్స్ ఎగ్జామ్ ఫలితాలు విడుదల..!!

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ ఎగ్జామ్ రిజల్ట్స్ ను సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి గురువారం విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరీల్లో 36,334 మంది విద్యార్థులు అర్హత సాధించారని సెక్రటరీ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి 23న నిర్వహించిన పరీక్షకు 89,246 మంది అప్లై చేసుకోగా, 84,672 మంది హాజరయ్యారు. గురుకులాల్లో 5వ తరగతికి సంబంధించి 51,408 సీట్లు ఉన్నాయి. ఇటీవల దివ్యాంగులు, అనాథలు, ఫిషర్ మెన్, ఆర్మీ, ఈడబ్ల్యూఎస్, ఏజెన్సీ, ఎంబీసీ కేటగిరీలకు చెందిన స్టూడెంట్స్ కు సంబంధించిన ఫలితాలను రిలీజ్ చేయగా 1944 మంది ఎంపిక అయ్యారు. ఇక మిగిలిన వివిధ కేటగిరీలకు చెందిన 13,130 సీట్లకు గాను ఫలితాలను దశల వారీగా రిలీజ్ చేస్తామని సెక్రటరీ అలుగు వర్షిణి వెల్లడించారు.



## రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతున్నది:ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** ప్రస్తుతం రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన జరుగుతున్నదని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. నెమళ్ళు అరుస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని, లేళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్న చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నరికి ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారంటూ కంచ గచ్చిబౌలిలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. దాశరథి శత ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ జాగృతి రూపొందించిన 'ఆ చల్లని సముద్ర గర్భం' దృశ్యగీతాన్ని శుక్రవారం నగరంలో సహచర ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ...కెసిఆర్ హయాంలో తెలంగాణలో 7.7 శాతం అడవులు పెరిగాయనీ, ఇప్పుడు రాష్ట్రంలో చెట్లను పీకేసే పరిపాలన సాగుతున్నదని తెలిపారు. ఈ ప్రకృతి విధ్వంసానికి వ్యతిరేకంగా తెలంగాణ నేలమీద మరో ఉద్యమం జరుగుతున్నదని, ఈ ఉద్యమంలో ప్రజలంతా, విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాగా, నిజాం రాజు ఎన్ని హింసలు పెట్టినా దాశరథి తెలంగాణ వాదాన్ని వదలలేదని కొనియాడారు. ప్రతి ప్రజా ఉద్యమంలో పాల్పంచుకున్న గొప్ప వ్యక్తి దాశరథి అని కీర్తించారు. తెలంగాణ ఉద్యమానికి దాశరథి రచనలు స్ఫూర్తినిచ్చాయనీ, పోరాటానికి దాశరథి మందుగుండు సామాగ్రిని తయారు చేశారని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ సోయితో పరిపాలన జరగడం లేదనీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చిన దౌర్భాగ్యమైన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఎంఎల్‌సి కవిత విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, మాజీ సరస్వతి పరిషత్ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, కవి, రచయిత కాంచనపల్లి గోవర్ధన్ రాజు, జాగృతి జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్లా శివ శంకర్, పాత్రికేయులు పరాంకుశం వేణుగోపాల స్వామి, రచయిత మిట్టపల్లి సురేందర్, సింగర్ మానుకోట ప్రసాద్, సందీప్, దర్శకులు పూర్ణ, మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్, జాగృతి నాయకులు శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## గులాంగిరి చేసే వారికే పదవులు ఇస్తారా..?:ఎంఎల్ఎ రాజాసింగ్

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరఫున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై బీజేపీ సీనియర్ నేత, గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన వారికే పదవులు ఇస్తారా అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఇంకా బీజేపీకి అభ్యర్థులే కరువయ్యారా అని ప్రశ్నించారు. గులాంగిరి చేసే వారికే పోస్టులు, టిక్కెట్లు ఇవ్వడమేమిటని నిలదీశారు. పార్టీలో ఎంత ముఖ్య నాయకుడైతే మాత్రం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన వారికే అవకాశం ఇస్తారా అని ప్రశ్నించారు. మిగతా పార్లమెంట్ పరిధిలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంకెవరూ కంటికి కనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవలే రాజాసింగ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడి నియామకంపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్ష పదవిని నిఖార్సయిన పార్టీ నేతలకు మాత్రమే ఇవ్వాలని కేంద్ర అధినాకయత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో రహస్యంగా సమావేశాలు అయ్యే వారికి ఎట్టి పరిస్థితుల్లో అధ్యక్ష పదవి ఇవ్వొద్దంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధ్యక్షుడి కోసం పని చేసే వారికి కాకుండా పార్టీకి, కార్యకర్తల కోసం పనిచేసే వారికి అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుదని చేసిన వ్యాఖ్యలు బిజెపిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దీనిపై పార్టీలో అంతర్గతంగా చర్చ కూడా జరిగి అది పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్షుడిపైనే పరోక్షంగా విమర్శల జోరు పెంచడంతో మరింత రచ్చ జరుగుతోంది.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**శంకర్ పల్లి ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో రామంతపూర్ గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. మరిన్నో జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మరో జింక మృతి

**హైదరాబాద్ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత వారం రోజులుగా ప్రభుత్వం 400 ఎకరాల భూమిని చదును చేస్తున్న విషయం తెలిసిందే. అయితే గురువారం సుప్రీంకోర్టు దానిపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రభుత్వం పనులు ఆపింది. అప్పటి వరకు అడవి ప్రాంతంలోని చెట్లను తొలగిస్తూ భూమిని చదును చేసుకుంటూ వెళ్లిన బుల్డోజర్ల ధాటికి ఇప్పటికే ఒక జింక మృతి చెందగా తాజాగా మరో జింక శుక్రవారం మరో జింక మృతి చెందింది. పచ్చని అడవే తమ అవాసామని భావించిన వన్యప్రాణులు, పక్షులు ఇప్పుడు విలవిలలాడుతున్నాయి. తమ ఉనికిని, అవాసాలను కోల్పోయి జనావాసాల మధ్య తీరుగుతున్నాయి. 400 ఎకరాల భూమిలో చెట్లను తొలగించడంతో ఒక జింక యూనివర్సిటీ మైదానం వైపు వచ్చింది. దీంతో ఒక్కసారిగా కుక్కలు దాడి చేయడంతో ఆ జింకకు తీవ్ర గాయాలయ్యాయి. అది గమనించిన యూనివర్సిటీ విద్యార్థులు, వర్సిటీ సెక్యూరిటీ వెంటనే జింకను చికిత్స నిమిత్తం నల్లగండ్లలోని వెటర్నరీ హస్పిటల్‌కు తరలించారు. అక్కడ డాక్టర్ పరిశీలించి జింక మృతి చెందినట్లు నిర్ధారించారు. అక్కడ నుండి వైద్యులు పోస్టుమార్టం నిమిత్తం జింకను నానాక్‌రామ్‌గూడలోని వెటర్నరీ హస్పిటల్‌కు తరలించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జంతువులు లేవని స్టేట్ మెంట్ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు జింకలు చనిపోతుంటే ఏం సమాధానం చెప్తారని ఏబివిపి విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. పచ్చని అడవులను నాశనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి పక్షులు, జంతువులు బలి అవుతున్నాయని, దీనిని గమనించి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు.



## ప్రభుత్వానికి మేము చెప్తే వింటారా! రాజకీయాలు మిత్ర బంధాలు వేరు.. సీపీఐ నారాయణ

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

భూముల విషయంలో ప్రభుత్వానికి మేము చెప్తే వింటారా? మా మాట వింటారా? మేము మా అభిప్రాయం చెప్తాం.. అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాజకీయాలు మిత్ర బంధాలు వేరు.. ప్రస్తుత హెచ్‌సీయూ భూముల సమస్య వేరు అని చెప్పారు. రాజకీయాల్లో ఎవరికి ఎవరు శాశ్వత మిత్రులు కాదు.. శాశ్వత శత్రువులు కాదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సీయూకు భూములు కేటాయించారని వివరించారు. భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై పడిందన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేర్ ఆస్పత్రి యాజమాన్యం అక్కడ ఆసుపత్రి కోసం సహకరించాలని కోరిందని, అయితే విద్య వ్యవస్థకే ఆ భూములని అప్పట్లోనే మేము స్పష్టం చేశామని గుర్తుకు చేశారు. విద్య వ్యవస్థ విస్తృతికి ఈ భూములను ఉపయోగించాలని నారాయణ కోరారు. జనం పెరుగుతుంది కానీ, భూమి పెరగదు కదా, ప్రభుత్వ భూములు అమ్మ కూడదన్నారు. గత ప్రభుత్వాలు భూములు అమ్మారు అంటున్నారు.. వాళ్ళు ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నారు కదా.. చట్ట ప్రకారం ప్రభుత్వానికి ఈ భూములు వచ్చాయి.. రేవంత్ రెడ్డికి భూములు ఇవ్వలేదు.. అని నారాయణ వివరించారు. ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల విషయంలో పునరాలోచించాలని, వెంటనే ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దన్నారు. విద్యార్థులను కొడుతుంటే.. భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా? అని నిలదీశారు. వక్ఫ్ బిల్ పై నారాయణ మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని అన్నారు. రెండు సభలను బుల్డోజ్ చేశారని, రాజ్యాంగానికి ఏం విలువ ఉందని మండిపడ్డారు. పార్లమెంటులో బిల్లు అయినప్పటికీ కూడా బయట మా ఆందోళనలు కొనసాగుతాయని ఫైర్ అయ్యారు.



## యూనస్‌తో మోడీ భేటీ

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):** బంగ్లాదేశ్‌లో హిందువులతో సహా మైనారిటీలపై దాడులు జరగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోందని, ఈ అరాచకాలపై సమగ్రంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ ఛీఫ్ అడ్వయిజర్ మహమ్మద్‌యూనస్‌తో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించారు. బాధితులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్న నమ్మకంతో ఉన్నామని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు శుక్రవారం భేటీ అయ్యారు. గత ఏడాది ఆగస్టులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలగి దేశం విడిచివెళ్లిన తరువాత భారత్, బంగ్లాదేశ్ నేతల మధ్య భేటీ జరగడం ఇదే మొదటిసారి. యూనస్‌తో మోడీ భేటీ తరువాత విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ ఈ వివరాలు తెలియజేశారు. సుస్థిర, ప్రగతిశీల, ప్రశాంత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని ప్రజలే కేంద్రంగా ఉండే సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తుందని మోడీ పేర్కొనట్టు చెప్పారు. " బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను భారత్ కోరుకుంటోందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దుల్లో అక్రమ వలసలను నియంత్రించాలని కోరారు. సరిహద్దు భద్రత, సుస్థిరత కాపాడేందుకు చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు" అని మిస్రీ తెలిపారు.



## గ్రూప్1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు శుభవార్త

**న్యూఢిల్లీ ఏప్రిల్ 04(ప్రజాక్షేత్రం):**

గ్రూప్1 అభ్యర్థులకు సర్వోన్నత న్యాయ స్థానం శుభవార్తను అందించింది. 2022లో దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి జారీ చేసిన జివొ 55కు సవరణ తీసుకొస్తూ.. ఫిబ్రవరి 8వ తేదీన తెలంగాణ ప్రభుత్వం జివొ 29ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీనిని రద్దు చేయాలని.. గ్రూప్1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జివొ 29 చెల్లుబాటు పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇప్పటికే టిజిపిఎస్‌సి గ్రూప్1 జనరల్ ర్యాంకులను విడుదల చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల పరిశీలన జరుగనుంది.



# జగమెరుగని ధీరుడు జగజీవనునికి భారతరత్న ఎన్నడు?

ఈ భారతదేశంలో 33 కోట్ల దేవతలు మరియు వారికి నాయకత్వం వహించినట్లు విష్ణు, ఈశ్వర, బ్రహ్మ అనే ముగ్గురు దేవతల గురించి మనం కథలుగా వినే ఉంటూ ఉంటాం, కానీ ఎక్కడ ఖచ్చితమైన ఆధారాలు అయితే ఇంతవరకు కనబడలేదు.

కానీ అప్పుడు ఆ 33 వేల కోట్ల దేవతలకు ముగ్గురు విష్ణు, ఈశ్వర, బ్రహ్మ ,ఎలాగైతే ఉండేవారో ఆధారాలు లేనప్పటికీ ఈరోజు ఇంతకుముందు కానీ ఇప్పుడు కానీ ఈ దేశంలో 140 కోట్ల జనాలకు ఈ ముగ్గురు ఆధారాలతో మన ముందు ఈ దేశంలో జీవించి ఉన్నారనేది మనం చూస్తున్న వారే...

**మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్లు.**

ఈ ముగ్గురిలో మహాత్మ జ్యోతిబాపూలే గారు స్వతంత్రం కంటే ముందే ఈ దేశంలో అసమానతలు నిర్మూలించాలని పోరాటం చేసి అందరికీ విద్య అందేలా విప్లవాత్మకమైన మార్పులకు పునాదులు వేశారు.

మరి రెండవ వారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశానికి స్వాతంత్రం రావడానికి ఎలాగైతే పోరాటం జరిగిందో పోరాటం చేసే స్వాతంత్రాన్ని తెచ్చుకున్నామన్నది ఎంత నిజమో బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలో ఒకవైపు కుల వివక్షతో చదువుకే నోచుకోలేనటువంటి కులంలో పుట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇంత పెద్ద దేశానికి రాజ్యాంగాన్ని రాయగలిగే గొప్ప జ్ఞాని కావడం, అంతేకాకుండా మొట్టమొదటగ ఆసియా ఖండం నుంచే ప్రపంచానికి ఆర్థిక మూల సూత్రాలను సాధించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఈ దేశంలో 93% ప్రజలకు ఓటు హక్కు ఉండేది కాదు ఈ దేశ పెద్దలతో కొట్లాడి అణగారిన వర్గాలకు రిజర్వేషన్లతో పాటు కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, అందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజాస్వామ్యానికి ఆద్యం పోసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందుకే మొన్న ఆయన 125వ జయంతి సందర్భంగా సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి ఆయన పుట్టినరోజును ప్రపంచ జ్ఞాన దినంగా ప్రకటించడం జరిగింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ యూదులపై జరిపిన మారణకాండనే గుర్తుపెట్టుకున్న ప్రపంచం సొంత జర్మన్ పౌరుల పట్ల వ్యవహరించిన క్రూర తీరు ఏ విధంగా అయితే ఎవరికి కనబడలేదో! మన దేశ విభజన టైం లో హిందూ ముస్లింల గురించి తప్ప పంజాబ్ బార్డర్లో జరిగిన ధన, మాన, ప్రాణ నష్టం కలిగిన సిక్కుల గోష కానీ దేశ విభజన టైం లో దళితుల గురించి పట్టించుకున్న నాధుడే లేడు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ గార్ల వంటి వారు లేకుంటే వీరి పరిస్థితి మరింత దారుణంగా ఉండేదేమో... ఈ సంఘటనలు "Train to Pakistan book"Kushwanth Singh కానీ తెలుగులో గోపీచంద్ నటించిన సాహసం సినిమా కానీ బాలీవుడ్ సినిమా గోల్డ్ ఈ మధ్యనే కలాంక్ సినిమాలలో ఆ సందర్భాలు మనకు చూపించే ప్రయత్నం చేస్తారు డైరెక్టర్లు..

ఆనాడే ఆకాశానికి నిచ్చెన మెట్లు వేసిన రావణుడు పుట్టిన నా దేశంలో విభీషణుడిపై రావణాసురుడు బ్రహ్మాస్త్రాన్ని వేస్తే రాముడు కూడా ఆపలేని పరిస్థితిలో దాన్ని ఏదో పెట్టి ఆపి త్రినాథున్కలు చేసిన వీరుడు జాంబవంతుడు ఈ విషయం ఏ విధంగా అయితే ప్రపంచానికి తెలిసి రాలేదో ఆయన వారసుడైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఘనత అదే విధంగా ఈ దేశంలో కనరాకుండా కుట్రలు చేశారు...

బాబు జగ్జీవన్ రామ్ గారు 1908వ సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రం చాంద్వా గ్రామంలో శోభిరాం, బసంతి దేవి దంపతులకు జన్మించారు. ఆరవ ఏటనే తండ్రి మరణించారు 1913 వ సంవత్సరం చంద్వ గ్రామం వరద తాకిడికి గురైంది ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఇల్లు కూడా కూలిపోయింది. బాల్యం దశలో స్కూల్లో కుండలో నీళ్లు తాగనీయని కులవరీక్ష ను ఎదుర్కొన్న నాటి నుంచి మొదలుకుంటే ఆయన కష్టం వ్యక్తిత్వం, వికాసం, సాధించిపెట్టిన సంస్కరణలు, చట్టాలు, హక్కులు, వర్ణనాతీతం ఈ దేశానికి...

1931లో కలకత్తా విశ్వవిద్యాలయంలో బీఎస్సీ డిగ్రీ పాసయ్యారు, 1935 వ సంవత్సరంలో డాక్టర్ బీర్బల్ కుమార్తె అయిన సౌభాగ్యవతి ఇంద్రాణి దేవితో వివాహం జరిగింది వీరికి ఇద్దరు సంతానం వారు పేర్లు సురేష్ కుమార్, మీరా కుమారి.

1934వ సంవత్సరం నుండి 1942వ సంవత్సరం వరకు "డిప్రెసెడ్ క్లాస్ లీగ్" అధ్యక్షుడుగా ఉన్నారు. ఉత్తరాదిలో జరిగిన అనేక సామాజిక పోరాటాలలో ప్రధాన భూమిక పోషించారాయన





1936వ సంవత్సరంలో భారత చట్టం ప్రకారం శాసనమండలికి రిజర్వ్డ్ అభ్యర్థిగా నామినేట్ చేయబడ్డారు 1942వ సంవత్సరం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపారు.

1946లో నెహ్రూ అధ్యక్షతన మధ్యంతర ప్రభుత్వాన్ని బ్రిటీష్ వైస్రాయ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా అందరికన్నా చిన్న వయసులో ఉన్నందున ఆయనను బేబీ మినిస్టర్ గా పిలిచేవారు. ఆ క్రమంలో జగ్జీవన్ రామ్ గారు ఐక్యరాజ్యసమితి జెనీవా నగరంలో జరిగిన మహాసభకు వెళ్లి తిరిగి వస్తుండగా విమాన ప్రమాదంలో తన కాలు విరిగిపోవడం వలన ఆర్టికల్ 17 పై జరుగుతున్న చర్చకు హాజీరు కాలేకపోయాడు, కానీ రాజ్యాంగ మహాసభ అసెంబ్లీకి అంబేద్కర్ను రాకుండా కుట్ర చేసి అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని సరైనతీరులు అమలు చేయకుండా కుట్రలు జరుగుతుంటే, నేను లేకున్నా మా బాబు జగ్జీవన్ రాము వెళితే న్యాయం జరుగుతుందని ఆలోచించి బాబాసాహెబ్ అంబేద్కర్ గారు బాబు జగ్జీవన్ రామ్ గారికి లేఖ రాస్తారు, కాలు విరిగి బెడ్ పై ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అంబేద్కర్ మాటను గౌరవించి రాజ్యాంగ అసెంబ్లీలో కీలకపాత్ర వహించి దాన్ని కాపాడుకోవడమే కాకుండా రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఆరు సంవత్సరాలలోపే అంబేద్కర్ గారు చనిపోతే దాన్ని 1986 వరకు కూడా కాపాడుకున్న వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ గారు కానీ బాబు జగ్జీవన్ రామ్ గారి మరణం అనంతరం ఈ దేశంలో రాజ్యాంగాన్ని ఒక్కొక్క పేజీ ఏవిధంగా తొలగిస్తున్నారు మనం చూస్తూనే ఉన్నాం...

బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రపంచంలో ఎవ్వరికి సాధ్యపడనంత రీతిలో 50 సంవత్సరాలు పార్లమెంటు మెంబర్ గా అందులో 33 సంవత్సరాలు మంత్రిగా అనేక శాఖలకు మంత్రిగా వ్యవహరించి..

ముఖ్యంగా కార్మిక మంత్రిగా ఉండి ఇప్పుడు కార్మికులు అనుభవిస్తున్న ఎన్నో సదుపాయాలు , అతిపెద్ద కీలకమైన 12 శాఖలు 1946 47 ప్రాంతంలోనే ఈ దేశానికి సాధించి పెట్టాడు 1952 కమ్యూనికేషన్స్ మంత్రిగా ఉండి అందులో దళితులకు ఉద్యోగాలు గాని రిజర్వేషన్స్ గాని ఎన్నో నూతన శాఖలను ప్రారంభించి 1969 బ్యాంకుల జాతీయకరణ కార్య క్రమంలో ఇందిరా గాంధీ గారితో చర్చ చేసి అవి దళితులకు ఏ విధంగా ఉపయోగపడాలో సూచనలు చేయడం జరిగింది... ఆ తరువాత వ్యవసాయ మంత్రిగా, ఆహార మంత్రిగా, ఈ దేశ విభజన తర్వాత దేశంలో అణగారిన వర్గాలు అన్నమో రామచంద్ర అని ఆర్తనాదాలు వినిపిస్తున్న సందర్భంలో "పి ఎల్ 480" అమెరికా అనే ప్రోగ్రాం ద్వారా ఆహార సరుకులను అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వారం..

**ఆ సందర్భంలో హరిత విప్లవం(Green Revolution),Weat Revolution వంటి నూతన గోధుమల పంట సాగు వంటి విప్లవానికి నాంది పలికి...**

నేను మంత్రిగా ఉన్నంతకాలం ఈ దేశంలో ఆకలితో ఎవరిని చావనీయననే నినాదంతో ముందుకెళ్లి అందరికీ అన్నం పెట్టిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్..

డిఫెన్స్ మినిస్టర్ గా ఉన్నప్పుడు శతాబ్దాలుగా ఈ దేశానికి ఏ యుద్ధంలో కూడా విజయం అందలేదు కానీ జగ్జీవన్ రామ్ గారి నాయకత్వంలో తొలి విజయాన్ని అందించి బంగ్లాదేశ్ కి విముక్తి కలిగించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ గారు కానీ ఈ విషయంలో బాబు జగ్జీవన్ రామ్ గారికి రావలసిన భారతరత్న ప్రధాని ఇందిరాగాంధీకి ఇచ్చారు (ఇచ్చుకున్నారు) కానీ ఆ సందర్భంలో బంగ్లాదేశీయులు బాబు జగ్జీవన్ రామ్ గొప్పతనాన్ని మెచ్చి మంచితనాన్ని గుర్తించి మేము కూడా భారత్‌లో కలుస్తామని ముందుకు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి కానీ అప్పట్లో ఏ అవార్డు దక్కని బాబు జగ్జీవన్ గారికి 2012లో"FRIENDS OF LIBERATION" పురస్కారం ఇచ్చి గౌరవించింది.

ఇండియన్ డిప్రెసెడ్ క్లాస్ పార్టీని స్థాపించి బీహార్ అసెంబ్లీకి 15 సీట్లు పోటీ చేసి 14 సీట్లు సాధించి ప్రభుత్వంలో భాగస్వామి అయినారు. ఆ తరువాత 1977 ఎమర్జెన్సీ సందర్భంగా ఇందిరా గాంధీని వ్యతిరేకించి..

కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అని నూతన పార్టీ పెట్టి రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తే ఆ మీటింగ్ కు జనాలను వెళ్లకుండా అప్పట్లో పేరు మోసిన హీరో రిషికపూర్ నటించిన బాబి సినిమాను అప్పట్లో ఏకైక ఛానల్ దూరదర్శన్‌లో ప్రదర్శించి కుట్రలు చేస్తే.. ఆ మరుసటి రోజున అన్ని ప్రధాన పేపర్లలో BABU BEATS BABBY అని వెలువడ్డది. ఆ సమయంలో 28 పార్లమెంటు సీట్లు సాధించి జయప్రకాశ్ నారాయణతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆ క్రమంలో ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఎన్నికలు అయ్యేంతవరకు బాబు జగ్జీవన్ రామ్ గారిని ప్రచారం చేసుకున్న ఈ దేశం కుల వివక్ష కారణంగా ప్రధాని కానీయకుండా మొరార్జీ దేశాయిని ప్రధానిగా చేశారు అందులో డిఫెన్స్ మినిస్టర్ మరియు ఉప ప్రధాని గానే మిగిలిపోయారాయన.

ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలి అని కలలు కన్నా వారిలో లోక్ సత్తా నాయకులు జయప్రకాశ్ నారాయణ, బాబు జగ్జీవన్ రామ్, లాలూ ప్రసాద్, మూలాం సింగ్ యాదవ్, నితీష్ కుమార్లు ప్రధాన భూమిక పోషించారు ఈ దేశంలో..

రాజీవ్ గాంధీ గారు ఈ దేశానికి అతి చిన్న వయసులో 40 సంవత్సరాలలోనే ప్రధాని అయిన వ్యక్తి తల్లి ఇందిరా మరణంతో దేశ రాజకీయాల్లో అనుహికంగా నాయకుడు అయినాడు కేవలం ఐదు సంవత్సరాలు 1984 నుంచి 89 వరకు చేసి 1991లో ఎన్నికల ప్రచారంలో ఉండగా LTTE చేతిలో బాంబు దాడిలో మరణించిన రాజీవ్ గాంధీకి 1991 లోనే భారతరత్న అవార్డు ప్రకటించారు అదే సంవత్సరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా భారతరత్న అవార్డు ప్రకటించారు ఇందిరాగాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడే 1971 లోనే ప్రకటించేసుకున్నారు కానీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి మాత్రం 1990లో భారతరత్న ప్రకటించారు వాజ్‌పేయి గారికి ప్రణబ్ ముఖర్జీ గారికి ఇలా ఎంతో మందికి భారతరత్నలు ప్రకటించి...

ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఉత్తమ పార్లమెంటరీయన్ గా మరియు 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా, మరియు 33 సంవత్సరాలు మంత్రిగా, ఎన్నో శాఖలు ఎన్నో ఉద్యమాలు, హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం అణగారిన ప్రజల ఆకలి తీర్చిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ గారికి నేటి వరకు భారతరత్న ఇవ్వక పోవడం ఇంకా అస్పృశ్యత కుల వివక్ష కొనసాగుతున్నదని కళ్లకు కనిపిస్తూనే ఉంది.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులర్పిస్తూ...

**పి ఆనంద్**
**(B.Com, MBA, B.Ed.MA,Eng,LLM)**
**మహాజన సోషలిస్టు పార్టీ(MRPS)**
**జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా**

## శోభా యాత్రలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**తొగుట సీఐ లతీఫ్**

**ప్రజా క్షేత్రం, దౌల్తాబాద్:** శ్రీరామనవమి, హనుమాన్ జయంతిల శోభాయాత్రలు శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శ్రీరామనవమి, హనుమాన్ జయంతిల సందర్భంగా మండలంలోని పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీతారాముల కళ్యాణం, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు. శోభాయాత్ర శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారితో సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాంటివి మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీరాం ప్రేమ్ దీప్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం

**తెలంగాణ బ్యూరో, మార్చి 04 (ప్రజాక్షేత్రం):** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని మదీనా మసీదులో, మసీద్ కమిటీ సభ్యులు మరియు దాతల సౌజన్యంతో ఏర్పాటు చేసిన 3 సీసీ కెమెరాలను ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్ని దేవలయాల్లో, మసీదు, చర్చిలలో మరియు ప్రార్థన మందిరాల్లో, గ్రామ కూడలి వద్ద, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు నివారించడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో కెమెరాలు ఏర్పాటు చేసిన మసీదు కమిటీ సభ్యులను మరియు దాతలు సిఐ, ఎస్సై చిర్ర సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్, పోలీస్ కానిస్టేబుల్ వేణు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో వైద్యులు లేక ఇబ్బందులు

**తెలంగాణ బ్యూరో, మార్చి 04 (ప్రజాక్షేత్రం):** హత్నూర మండలం గోవిందరాజు పల్లి గ్రామానికి చెందిన వడ్డె రమేష్ శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళుతూ హత్నూర సమీపంలో అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు హత్నూర ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా అక్కడ డాక్టర్ లేకపోవడంతో స్టాఫ్ నర్సు చూసి గాయాలు తీవ్రంగా అయ్యాయాని వేరే ఆసుపత్రి కు తీసుకెళ్లాలని చెప్పడంతో ఆసుపత్రి ఆవరణలో ఉన్న అంబులెన్స్ లో వెళదామని చూస్తే అంబులెన్స్ డ్రైవర్ గాని సిబ్బంది గాని ఎవరూ లేరు. దీంతో స్థానికులు జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా డ్రైవర్ సొంత పనిపై వెళ్లడంతో అందుబాటులో లేకపోయాడని రేపు డ్రైవర్ ఉండేలా ఏర్పాటు చేస్తానని చెప్పిందన్నారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్న వైద్య సేవలు లేకపోవడంతో ప్రైవేటు వాహనంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి సమయంలో వైద్య చికిత్సలు అవసరమై చికిత్స కోసం వెళితే డాక్టర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు . 24 గంటల పాటు వైద్యాసేవలు అంబులెన్స్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.



## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు విశేష ఆదరణ

**ప్రజా క్షేత్రం, కరీంనగర్ ముకరంపుర:** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం గ్రామాలలో సాయంత్రం డివిజన్లలో పాదయాత్ర కొనసాగుతుందని 3,22,24,25 డివిజన్లలో కొనసాగి సుభాష్ నగర్ బుద్ధ విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు. గాంధీ మహాత్ముడు వంద సంవత్సరాల క్రితం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన విషయం ఈ తరానికి తెలుపుకుంటూ అదే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించుకుంటూ బిజెపి నాయకులు అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజలలోకి వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, స్థానిక డివిజన్ల భాద్యులు గంట కళ్యాణి శ్రీనివాస్, దండి రవీందర్, జిడి రమేష్, కల్వల రామచంద్రం, కుర్రపోచయ్య, కీర్తి కుమార్, ముల్కల కవిత, యనమల మంజుల, మెండి చంద్రశేకర్, కర్ర రాజాశేకర్, ముక్క భాస్కర్, రాజకుమార్, రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రోగుల సేవలో నర్సుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజా క్షేత్రం, కరీంనగర్ ముకరంపుర:** ఆస్పత్రుల్లో రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదవబోతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం గణేష్ నగర్ లోని ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రోగి కోలుకోవడంలో నర్సుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. మానవతా దృక్పథంతో వారు సేవలందించాలని సూచించారు. నర్సింగ్ విద్యను పట్టుదలతో అభ్యసించి భవిష్యత్తులో వివిధ హోదాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ నవీనా, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల, ప్రిన్సిపాల్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ లీలావతి పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ

**ప్రజా క్షేత్రం, దేవరకొండ:** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం గుండ్లపల్లి మండలంలో గోనబోయినపల్లి, దేవత్ పల్లి తండా గ్రామ పంచాయతీ లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి విచ్చేసి లబ్ధిదారులకు సన్న బియ్యం అందించటం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## హైకోర్టుకు హీరోయిన్ హన్సిక

స్టార్ హీరోయిన్ హన్సిక బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన గృహ హింస కేసు కొట్టివేయాలని ఆమె కోరారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసు నమోదైంది. ఈ కేసుపై విచారణ చేపట్టిన జస్టిస్ సారంగ్ కోత్వాల్, జస్టిస్ ఎస్.ఎం. మోదక్‌లతో కూడిన ధర్మాసనం హన్సిక సోదరుడి భార్యకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3కు వాయిదా వేసింది.

హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.




## పుష్ప 3లో రౌడీ హీరో..!

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన "పుష్ప 2" సినిమా గత ఏడాది విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1,740.95 కోట్లు వసూల్ చేసింది. అయితే ఈ సినిమాకి సీక్వెల్ గా పుష్ప 3 కూడా ఉంటుంది అని సినిమా చివరిలో డైరెక్టర్ హింట్ ఇచ్చాడు. ఈ సినిమా చివరిలో ఒక హీరోను వెనుక నుండి చూపించాడు. అయితే ఆ హీరో ఎవరా అని సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. తాజాగా దీనిపై డైరెక్టర్ సుకుమార్ స్పందించాడు.

చెన్నైలో జరిగిన ఒక అవార్డుల కార్యక్రమంలో.. హోస్ట్ "పుష్ప 3" సినిమాలో నటించిన ఆ హీరో ఎవరు అని అడిగాగా.. దానికి సుకుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆ హీరో ఎవరు అని తనకు కూడా తెలియదని చెప్పాడు. అయితే మీరు 2025లో కలుస్తున్న సుకుమార్‌కు కూడా దాని గురించి తెలియదు. కానీ, 2026 లో కలవబోయే సుకుమార్ ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వగలరు అని సుకుమార్ అన్నారు. అయితే ఈ సినిమాలో నాని లేదా విజయ్ నటిస్తున్నారు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది. కానీ "పుష్ప 3" లో విజయ్ దేవరకొండనే నటిస్తున్నారు అని బలంగా ప్రచారం జరుగుతుంది. ఈ వార్త కానీ నిజం అయితే అల్లు అర్జున్ – విజయ్ దేవరకొండ డెడ్లీ కాంబినేషన్ అని నెటిజన్స్ అంటున్నారు.

## ప్రదీప్ టీవీ క్రేజ్ టికెట్లు తెంపగలదా..?




ప్రదీప్ మాచిరాజు.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లితెర ద్వారా అతడు ప్రతి కుటుంబానికి పరిచయమే. ఎన్నో టీవీ షోలలో యాంకర్‌గా ప్రదీప్.. అందరికీ సుపరిచితమే. ఒకవైపు టీవీ షోస్ చేస్తూనే మరోవైపు సినిమాల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. ఇప్పటికే '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన ఫలితం అందుకోలేకపోయారు. కాగా ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. ప్రదీప్ నటించిన తాజాగా సినిమా 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' ఏప్రిల్ 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రదీప్‌కు ఉన్న టీవీ క్రేజ్ ఈ సినిమాకు ఎంత వరకు కలిసి వస్తుంది అనేది కీలకంగా మారింది. ప్రదీప్ సొంత స్నేహితులు కొందరు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. టీవీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న ప్రదీప్‌కు ఈ క్రేజ్ థియేటర్లలో టికెట్ల రూపంలో మారుతుందా? అని చర్చ జరుగుతోంది.

ప్రదీప్‌కు టీవీ ఆడియన్స్‌లో ఉన్న క్రేజ్ గురించి ఎటువంటి సందేహం లేదు. ఆయన షోలు టీఆర్పీ రేటింగ్స్‌లో ఎప్పుడూ టాప్‌లో ఉంటాయి. కానీ, ఈ క్రేజ్ సినిమా థియేటర్లలో టికెట్ల రూపంలో మారడం అంత సులభం కాదు. టీవీ ప్రేక్షకులు ఉచితంగా ఇంట్లో కూర్చుని షోలు చూస్తారు, కానీ సినిమా కోసం డబ్బు ఖర్చు చేసి థియేటర్‌కు రావాలంటే కంటెంట్ ఆకర్షణీయంగా ఉండాలి. గతంలో యాంకర్ సుమన్, రవి వంటి వారు సినిమాల్లో ప్రయత్నించినప్పటికీ పెద్దగా సక్సెస్ కాలేకపోయారు. ప్రదీప్ విషయంలో ఈ సమీకరణ మారుతుందా అనేది ఆసక్తికరం. అది తెలియాలంటే ఏప్రిల్ 11 వరకు ఆగాల్సిందే.

## మాస్ హీరోతో 'మ్యాడ్' డైరెక్టర్.. హ్యాండిల్ చేయగలడా..!

"మ్యాడ్" మూవీతో డైరెక్టర్ గా పరిచమైన కళ్యాణ్ శంకర్ మొదటి సినిమాతోనే మంచి హిట్టు అందుకున్నాడు. ఆ తరువాత చేసిన "మ్యాడ్ 2" మూవీ సూపర్ హిట్టు అయింది. అయితే ఈ సినిమాల హిట్టుతో స్టార్ హీరో మాస్ మహారాజ్ రవితేజ ను డైరెక్ట్ చేసే అవకాశం వచ్చింది. రవితేజ తో ఒక సూపర్ హీరో కథ చేయాలనీ డైరెక్టర్ కళ్యాణ్ ప్లాన్ చేస్తున్నాడు. అయితే ఇప్పటివరకు కామెడీ మూవీస్ చేసిన కళ్యాణ్ రవితేజ ను హ్యాండిల్ చేస్తాడా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రస్తుతం రవితేజ కూడా వరుస ఫ్లాప్స్ తో డీలా పడ్డాడు. రవితేజ కూడా ఒక మంచి హిట్టు కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరి కంబినేషన్ లో రాబోతున్న సూపర్ హీరో సినిమా ఎలా ఉండబోతుంది అని ఆసక్తి నెలకొంది. అయితే డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ మాత్రం ఈ సినిమా కథపై ఫుల్ కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాని రవితేజ కెరీర్ లోనే గొప్ప సినిమాగా ఉండాలని చూస్తున్నాడు. అలాగే రవితేజ ను ఒక కొత్త లుక్ లో ప్రెజెంట్ చేస్తున్నాడు. అయితే సూపర్ హీరో కథ కామెడీ సినిమాగా తీస్తాడా లేదా ఒక హై బడ్జెట్ సీరియస్ సినిమాగా తీస్తాడా అని తెలియాల్సి ఉంది. ప్రస్తుతం డైరెక్టర్ ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాని రాబోయే 4 నెలలోనే సెట్స్ పైకి తీస్కువెళ్ళాలి అని ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమాని 2026లోనే విడుదల కాబోతుంది.






Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330